క్లుప్తంగా

నేడు సర్టిఫికెట్ల పరిశీలన

కొయ్యూరు: అంగన్‌వాడీ వర్కర్, ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల సర్టిఫికెట్లను స్థానిక సీడీపీవో కార్యాలయంలో బుధవారం పరిశీలించనున్నారు. అభ్యర్థులందరూ ఒరిజనల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని సీడీపీవో విజయకుమారి తెలిపారు.అర్హులైన వారు ఈనెల 16న పాడేరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే మౌఖిక పరీక్షకు హాజరు కావలసి ఉంటుందన్నారు.

వీఆర్‌పురం మండల సర్వసభ్య సమావేశం రేపు

వీఆర్‌పురం: స్థానిక మండల పరిషత్ సమావేశాన్ని గురువారం నిర్వహించనున్నట్టు ఇన్‌చార్జ్ ఎంపీడీవో ఎం.రత్నకుమారి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఎంపీపీ కారం లక్ష్మి అధ్యక్షతన జరిగే సమావేశానికి మండల స్థాయి అధికారులు, సిబ్బంది తగిన సమాచారంతో హాజరు కావాలన్నారు. అన్ని పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు హాజరు కావాలని ఆమె కోరారు.

వైభవంగా షిర్డీ సాయి ఆలయ వార్షికోత్సవం



పూజలు నిర్వహిస్తున్న భక్తులు

చింతూరు: స్థానిక శ్రీ విఘ్నేశ్వర దత్తాత్రేయ సహిత షిర్డీ సాయిబాబా ఆలయ 11వ వార్షికోత్సవాన్ని మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఉదయం కాగడ హారతి, సామూహిక అష్టోత్తర కలశ జలాభిషేకం, మధ్యాహ్న హారతి, మహా అన్న సమారాధన నిర్వహించారు. సాయంత్రం పల్లకి ఉత్సవం, సంధ్యాహారతి, రాత్రి శేజ్‌హారతి, తీర్థప్రసాద వినియోగం కార్యక్రమాలు నిర్వహించారు. మండల వ్యాప్తంగా భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి బాబాను దర్శించుకున్నారు.

నేడు అష్టభైరవ సాధన మందిర ప్రారంభోత్సవం



ప్రారంభానికి సిద్ధమైన కిరాతవారాహి సమేత అష్టభైరవ సాధనా మందిరం

వై.రామవరం: మండల సరిహద్దు గ్రామమైన వెదురు నగరంలోని శివసాయి భువనేశ్వరి ఆశ్రమ దేవాలయాల ప్రాంగణంలో ఆశ్రమ నిర్వాహకులు సాయిరామ్ గురుస్వామి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన కిరాత వారాహి సమేత అష్టభైరవ సాధన మందిరాన్ని బుధవారం ప్రారంభించనున్నారు. ఈసందర్భంగా ఈనెల 14 నుంచి 16వ తేదీవరకు ఆశ్రమ ప్రాంగణంలో హోమాలు, అభిషేకాలు, ప్రత్యేకపూజా కార్యక్రమాలు, అన్న సంతర్పణలు నిర్వహించనున్నట్టు సాయిరామ్ తెలిపారు. ఈకార్యక్రమాల్లో భక్తులందరూ పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆయన కోరారు. ప్రత్యేక పూజలు, అన్నదానాలు చేసే భక్తులు వివరాలకోసం మొబైల్ నంబర్లు 9392128757, 9492056928, 9493205189, 8886721332లలో సంప్రదించాలని కోరారు.

కొర్రాలో వైద్యశిబిరం



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి రాంబాబు

డుంబ్రిగుడ: మండలంలోని కొర్రా పంచాయతీ కేంద్రంలో వైద్యాధికారి రాంబాబు ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. గర్భిణులు, బాలింతలతో పాటు పలువురికి వైద్య పరీక్షలు చేశారు. అనంతరం వైద్యాధికారి మాట్లాడుతూ సీజన్ మారుతుండడంతో జ్వరాలు విజృంభించే అవకాశం ఉందని, అందరూ తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు చిరంజీవి, వైద్య సిబ్బంది హెచ్‌వీ పద్మ, పీహెచ్‌ఎన్ రత్నమ్మ, ఏఎన్‌ఎం సుశీల,హెల్త్ అసిస్టెంట్ లవరాజు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతికి సీఎం జగన్ కృషి

ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్



ఆసరా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్

కూనవరం: పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేదల అభ్యున్నతికి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్ తెలిపారు. మండలంలోని కోతులగుట్ట వెలుగు కార్యాలయంలో మంగళవారం 2,451 మంది డ్వాక్రా సభ్యులకు వైఎస్సార్ ఆసరా 4వ విడత కింద రూ.కోటి చెక్కులు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్ ఆసరా, సున్నా వడ్డీ, వైఎస్సార్ చేయూత, జగనన్న తోడూ, బ్యాంకు లింకేజీ, సీఐఎఫ్ కింద మండలంలో రూ.50 కోట్లు పంపిణీ చేసినట్టు చెప్పారు. రంపచోడవరం నియోజక వర్గం పరిధిలో వైఎస్సార్ ఆసరా కింద డ్వాక్రా మహిళలకు రూ. 80 కోట్లు అందజేశామన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో డ్వాక్రా మహిళలు అప్పుల పాలయ్యారని చెప్పారు. రుణ బకాయిలు రద్దుచేస్తామని చెప్పి చంద్రబాబునాయుడు మోసం చేయడం వల్లే అప్పుల ఊబిలో కూరుకుపోవలసి వచ్చిందన్నారు. ఎన్నికల సమయంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను నూరు శాతం అమలుచేశారన్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చిత్రపటానికి డ్వాక్రా సభ్యులు క్షీరాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ పాయం రంగమ్మ, జెడ్పీటీసీ గుజ్జా విజయ, మండల జేసీఎస్ ఇన్‌చార్జి ఆవుల మరియాదాస్, మేరుకులం కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ దీకొండ గంగాధర్, కన్వీనర్ ఆలూరి కోటేశ్వరరావు, స్థానిక సర్పంచ్ కారం పార్వతి,మాజీ వైఎస్ ఎంపీపీ గుజ్జాబాబు, సొసైటీ అధ్యక్షుడు నోముల కొండలరావు, ఎంపీటీసీ కొమ్మాని అనంతలక్ష్మి, దివాకర్, సోందె పాపారావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ, సచివాలయం కన్వీనర్లు, గు హసారధులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం

వైఎస్సార్‌సీపీ పాడేరు నియోజకవర్గ సమన్వయకర్త మత్స్యరాస విశ్వేశ్వరరాజు



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మత్స్యరాస విశ్వేశ్వరరాజు

పాడేరు : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై మరింత విస్తృతంగా ప్రచారం చేయాలని వైఎస్సార్‌సీపీ పాడేరు అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త మత్స్యరాస విశ్వేశ్వరరాజు అన్నారు. మంగళవారం జి.మాడుగుల మండల కేంద్రంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీశ్రేణులు గ్రామాల్లోకి వెళ్లి పథకాలపై ప్రచారం చేయాలన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి సంక్షేమ పథకాలు దోహదపడతాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో గిరిజనులకే అధికంగా లబ్ధి చేకూరుతోందనే విషయాన్ని ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు అందరూ ప్రణాళికతో పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ కుడుముల సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఎన్. మత్స్యకొండం నాయుడు, అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

40 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక



టీడీపీ నేతలను వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న అరకు అసెంబ్లీ సమన్వయకర్త రేగం మత్స్యలింగం

ముంచంగిపుట్టు: మండలంలోని బంగారుమెట్ట పంచాయతీ వందనపల్లి గ్రామంలో టీడీపీ నేత చెండా అప్పారావు ఆధ్వర్యంలో ఆ పార్టీకి చెందిన 40 కుటుంబాల వారు మంగళవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వైఎస్సార్‌సీపీ అరకు సమన్వయరకర్త రేగం మత్స్యలింగం వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీలో చేరిన వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులమై వైఎస్సార్‌సీపీలో చేరినట్టు చెప్పారు. వైఎస్సార్‌సీపీ అరకు నియోజకవర్గ సమన్వయకర్త రేగం మత్స్యలింగం మాట్లాడుతూ భవిష్యత్తులో మన్యంలో టీడీపీ కనుమరుగుకావడం ఖాయమన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ 175 స్థానాలు కైవసం చేసుకోవడం తథ్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రత్నలమ్మ, ఎంపీటీసీ కొండమ్మ, మండల జేసీఎస్ కన్వీనర్ కొండలరావు, ఎంపీటీసీలు నాగరాజు, రాంచందర్, నోబో, పూర్ణ, మాజీ వైస్ ఎంపీపీ రవిప్రసాద్, వైఎస్సార్‌సీపీ మండల నేతలు జె.వి.వి.ఎస్.మూర్తి, సన్యాసిరావు,రాంప్రసాద్, జగన్నాథం, కొండబాబు, పద్మారావు పాల్గొన్నారు.

సంక్షేమ రథసారథి సీఎం జగన్

వైఎస్సార్‌సీపీ అరకు అసెంబ్లీ సమన్వయకర్త రేగం మత్స్యలింగం



మెట్టభాదిపుట్టులో తాగునీటి కుళాయిని ప్రారంభిస్తున్న అరకు అసెంబ్లీ సమన్వయకర్త మత్స్యలింగం

ముంచంగిపుట్టు: సంక్షేమ రథసారథి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని వైఎస్సార్‌సీపీ అరకు అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త రేగం మత్స్యలింగం అన్నారు. మండలంలోని బంగారుమెట్ట పంచాయతీ సరియాపల్లిలో జెడ్పీ నిధులు రూ.5లక్షలతో నిర్మించనున్న డ్రైనేజీ పనులను, మెట్టభాదిపుట్టు గ్రామంలో జల్ జీవన్ మిషన్‌లో నిర్మించిన నూతన తాగునీటి పథకాన్ని ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పర్యటించిన ఆయనకు గిరిజనులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు గడప వద్దే అందుతున్నాయని, ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్న సీఎం జగన్‌కు దేశ వ్యాప్తంగా ప్రశంసలు లభిస్తున్నాయని చెప్పారు. ఇతర రాష్ట్రాలు మన రాష్ట్రాన్ని చూసి నేర్చుకునే విధంగా పాలన కొనసాగుతోందని చెప్పారు. నాడు నేడుతో పాఠశాలలు, ప్రభుత్వ ఆస్పత్రులు, అంగన్‌వాడీ కేంద్రాల రూపురేఖలు మారాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రత్నాలమ్మ, ఎంపీటీసీ కొండమ్మ, మండల వైఎస్సార్‌సీపీ నేతలు మూర్తి,కొండలరావు,కొండబాబు,రవిప్రసాద్,రాంప్రసాద్,పద్మారావు,జగన్నాథం పాల్గొన్నారు.

ఓపీఎస్ అమలు చేయాలి

ముంచంగిపుట్టు: పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయాలని యూటీఎఫ్ మండల అధ్యక్షులు రాజు, కార్యదర్శి గోపి కోరారు. ఈ మేరకు ఓపీఎస్ సాధనకు పోస్టు కార్డు క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్టు వారు చెప్పారు.మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు ధర్మారావు, సూర్యనారాయణ, పుండరీ,వీరన్న, అవినాష్,దాసులు పాల్గొన్నారు.

మెగా వాలీబాల్ టోర్నీ రేపు

పాడేరు : జి.మాడుగుల పోలీసుల ఆధ్వర్యంలో ఈనెల 15న ఆ మండలంలోని బొయితిలి పంచాయతీ సూరిమెట్ట వద్ద మెగా వాలీబాల్ టోర్నీ నిర్వహిస్తున్నట్లు సీఐ రమేష్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జి.మాడుగుల మండలం బొయితిలి, కిల్లంకోట, లువ్వాసింగి, నుర్మతి, పెదబయలు మండలం లింగేటి, బొంగరం, ఇంజరి, గిన్నెలకోట, జామిగూడ, ముంచంగిపుట్టు మండలం కుమడ, బూసిపుట్టు పంచాయతీల పరిధిలో ఉన్న వాలీబాల్ జట్లకు మాత్రమే పోటీల్లో పాల్గొనే అవకాశం ఉందన్నారు. ప్రథమ బహుమతిగా రూ.20వేలు, ద్వితీయ బహుమతిగా రూ.15వేలు, తృతీయ బహుమతిగా రూ.10వేల నగదు అందజేస్తామన్నారు. టోర్నీలో పాల్గొన్న ప్రతి టీమ్‌కు వాలీబాల్, నెట్, యూనిఫాం ఉచితంగా అందజేస్తామన్నారు. పూర్తి వివరాల కోసం జి.మాడుగుల సీఐ(ఫోన్ 9440904222), జి.మాడుగుల ఎస్ఐ(ఫోన్ 9440904221)లను సంప్రదించాలని తెలిపారు.

తిమ్మాపురంలో గడప గడపకు మన ప్రభుత్వం రేపు

అడ్డతీగల: మండలంలోని తిమ్మాపురంలో గురువారం మధ్యాహ్నం 2 గంటల నుంచి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఎంపీడీవో ఎ.రంగారావు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి,ఎమ్మెల్సీ అనంత బాబు పాల్గొంటారని చెప్పారు.

ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట



జగ్గంపాలెంలో మందులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, ఎంపీటీసీ



లింగేటిలో రోగులను పరీక్షిస్తున్న వైద్య నిపుణులు



దోనెలపాలెంలో వృద్ధురాలి సమస్య తెలుసుకుంటున్న డాక్టర్

గంగవరం : రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యాన్ని పెద్దపీట వేస్తోందని, గ్రామీణ ప్రాంతాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల ద్వారా మెరుగైన వైద్య సేవలను ప్రజల ముంగిటకు తీసుకువచ్చిందని ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి తెలిపారు. జగ్గంపాలెంలో మంగళవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి, మాట్లాడారు. వైద్య పరీక్షలు చేయించుకున్న రోగులకు ఎంపీపీ కృష్ణారెడ్డి, ఎంపీటీసీ కుంజం పద్మావతి, సర్పంచ్ లీలావతి, వైద్య నిపుణులు మందులు పంపిణీ చేశారు. 104 వైద్య సిబ్బంది, గంగవరం, పిడతమామిడి పీహెచ్‌సీ వైద్యులు సేవలందించారు.

లింగేటిలో 244 మందికి వైద్య సేవలు

పెదబయలు: ప్రతి పేద కుటుంబానికి ఆరోగ్య భరోసా కల్పించడమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్టు పాడేరు జిల్లా ఆస్పత్రి వైద్య నిపుణులు గీతాంజలి తెలిపారు. మండలంలోని మారుమూల లింగేటి గ్రామ సచివాలయం ఆవరణలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 244 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్టు చెప్పారు. శస్త్రచికిత్సల నిమిత్తం ఇద్దరిని పాడేరు జిల్లా ఆస్పత్రి, విశాఖ కేజీహెచ్‌కి రిఫరల్ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోమంగి,పెదబయలు పీహెచ్‌సీల వైద్యాధికారులు డాక్టర్ ఎం.చైతన్య, డాక్టర్ నిఖిల్ వైద్య సిబ్బంది సిబ్బంది పాల్గొన్నారు.

112 మందికి వైద్య సేవలు

రాజవొమ్మంగి : మండలంలోని గడుఓకుర్తి పంచాయతీ దోనెలపాలెంలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ జీవన్, లాగరాయి పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ ఉషశ్రీ, జడ్డంగిపీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ నాగర్జున, వైద్య సిబ్బంది 112 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. తొమ్మిది మంది గర్భిణులు, బాలింతలకు ప్రత్యేక వైద్యసేవలందించారు. తొలుత ఈ శిబిరాన్ని సర్పంచ్‌లు సవిరెల చంద్రుడు, కొంగర మురళీకృష్ణ ప్రారంభించి, మాట్లాడారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. 104 డీఈవో శ్రీనివాస్‌పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబుల పర్యటన

వీఆర్‌పురం: ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్ బుధవారం వీఆర్‌పురం, ఎటపాక మండలాల్లో పర్యటించి పలుకార్యక్రమాల్లో పాల్గొంటారని అడ్డతీగల పీఏసీఎస్ చైర్మన్ తోట రాజేశ్వరరావు మంగళవారం తెలిపారు. ఉదయం 10.30 గంటలకు రేఖపల్లి పీహెచ్‌సీ నూతన భవనాన్ని ప్రారంభిస్తారని చెప్పారు. 11:00 గంటలకు రేఖపల్లిలో నాలుగో విడత వైఎస్సార్ ఆసరా సంబరాల్లో పాల్గొంటారని తెలిపారు. మధ్యాహ్నం 3:00 గంటలకు ఎటపాక మండలం నెల్లిపాకలో నాలుగో విడత వైఎస్సార్ ఆసరా కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. సాయంత్రం నెల్లిపాక, లక్ష్మీపురం, గౌరీదేవిపేటలలో పీహెచ్‌సీ భవనాలను ప్రారంభిస్తారని చెప్పారు.


వీధి కుక్కల దాడి.. ఇద్దరికి తీవ్ర గాయాలు

సీలేరు: వేర్వేరు చోట్ల వీధికుక్కల దాడిలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. స్థానిక దుర్గావీధికి చెందిన కొర్రా శివ (43) జీలుగు కల్లు సేకరణకు మంగళవారం జెన్‌కో చెక్‌పోస్టు సమీప అటవీ ప్రాంతంలోకి వెళ్తుండగా వీధి కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. వెంటనే ప్రభుత్వాస్పత్రికి తరలించడంతో సిబ్బంది వైద్యం అందించారు. అదే ప్రాంతానికి చెందిన మరొక వ్యక్తి కొర్రా సైతాన్‌పై కూడా దాడి చేశాయి. అతనిని కూడా వైద్యం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

మోతుగూడెం: ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని వై.రామవరం తహసీల్దార్ నాగరాజు అన్నారు. మండలంలోని మంగంపాడు, డొంకరాయి పోలింగ్ కేంద్రాలను ఎస్ఐ శివకుమార్‌తో కలిసి మంగళవారం ఆయన సందర్శించారు. మంగంపాడులో మాక్‌పోలింగ్ నిర్వహించి, ఓటర్లకు అవగాహన కల్పించారు.ఈవీఎంల ద్వారా ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించారు.

దారెలలో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



దారెలలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్,ఎంపీటీసీలు

ముంచంగిపుట్టు: మండలంలోని గల దారెల పంచాయతీ కేంద్రంలో జెడ్పీ నిధులు రూ.5లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు మంగళవారం ఎంపీటీసీ సభ్యుడు పాంగి మల్లికార్జున్, సర్పంచ్ పాంగి దురంగస్వామి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్ గిరీష్‌దొర,పంచాయతీ కార్యదర్శి అర్జయ్య పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధితులను ఆదుకుంటాం

పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



మెరికల్‌లో బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చుతున్న పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



చింతపల్లి ఆస్పత్రిలో బాధిత కుటుంబాలకు ధైర్యం చెబుతున్న విశ్వేశ్వరరాజు

చింతపల్లిరూరల్/గూడెంకొత్తవీధి/పాడేరు: రోడ్డు ప్రమాద బాధితులను ఆదుకుంటామని, వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి తెలిపారు. చింతపల్లి మండలంలోని భీమనాపల్లి వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మెరికల్ గ్రామానికి చెందిన జర్తా చిన్నమ్మి, వంతల అప్పారావు మృతిచెందిన విషయం తెలిసిందే. ఆ గ్రామానికి వెళ్లి మృతుల కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే మంగళవారం పరామర్శించి, ఆర్థికసాయం అందజేశారు. అనంతరం పాడేరులో జిల్లాఆస్పత్రికివెళ్లి క్షతగాత్రులను పరా మర్శించారు. వారికి మెరుగైన వైద్య సేవలందించాలని డాక్టర్లకు సూచించారు. ఆదివారం చింతపల్లి సమీపంలో జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఓ ఉద్యోగి, యువకుడు మృతిచెందారు. వారి కుటుంబాలను కూడా ఎమ్మెల్యే పరామర్శించి, ధైర్యం చెప్పారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తు న్నట్టు తెలిపారు. చింతపల్లి ఎంపీపీ కోరాబు అనూషాదేవి, జెడ్పీటీసీ బాలయ్య, వైఎస్సార్‌సీపీ చింతపల్లి, గూడెంకొత్తవీధి మండలాల అధ్యక్షులు మోరి రవి, లక్ష్మణ్ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పుష్పలత, ఎస్.రామ కృష్ణ, ఎంపీపీ బోయినకుమారి,లువ్వాసింగి ఎంపీటీసీ జి. సన్యాసిదొర, సొలభం ఎంపీటీసీ కె.చిన్నారావు,నాయకుడు వి.సూర్యప్రకాష్ నాయుడు పాల్గొన్నారు.

అధైర్య పడకండి అండగా ఉంటాం

గూడెంకొత్తవీధి: రోడ్డుప్రమాదంలో మరణించిన వారి కుటుంబ సభ్యులను, క్షతగాత్రులను మంగళవారం వైఎస్సార్‌సీపీ పాడేరు అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త మత్స్యరాస విశ్వేశ్వరరాజు పరామర్శించారు. చింతపల్లి ఆస్పత్రికి వెళ్లి క్షతగాత్రులకు అందుతున్న వైద్యసేవలపై డాక్టర్లతో మాట్లాడారు. ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు వారికి వైఎస్సార్ బీమా తోపాటు ప్రభుత్వం తరపున నష్టపరిహారం అందేలా ప్రయత్నం చేస్తానన్నారు. గాయపడి ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. చింతపల్లి ఎంపీపీ అనూషాదేవి, జెడ్పీటీసీ బాలయ్య, పార్టీ మండల అధ్యక్షుడు రవి, బొబ్బిలి లక్ష్మణ్, నాయకులు జల్లి సుధాకర్, మాజీ ఎంపీపీ వంతల బాబూరావు, వైస్‌ఎంపీపీ సత్యనారాయణ, నాయకులు కృష్ణారావు, సింహాచలం, రాంబాబు, చంటిబాబు, ఈశ్వరరావు రమేష్‌నాయుడు మత్యకొండనాయుడు తదితరులు పాల్గొన్నారు.

పశు సంవర్ధకశాఖ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న పశు సంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ అహ్మద్ షరీఫ్, చిత్రంలో ఎంపీపీ కృష్ణారెడ్డి

గంగవరం : పశుసంవర్ధకశాఖ అందిస్తున్న సేవలను గిరిజన రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, పశు సంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ అహ్మద్ షరీఫ్ రైతులను సూచించారు. మంగళవారం పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో స్థానిక పశు వైద్యశాలలో నిర్వహించిన పశు విజ్ఞాన బడి కార్యక్రమాన్ని వారు పరిశీలించి, మాట్లాడారు. పశుబీమావల్ల ఎన్నో ఆర్థిక ప్రయోజనాలున్నాయని వివరించారు.

పశుబీమా, టీకా కార్యక్రమాలపై అవగాహన కల్పించాలి

అనంతరం పశు సంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ అహ్మద్ షరీఫ్ గ్రామ సచివాలయ పశువైద్య సహాయకులతో సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లో విస్తృతంగా పర్యటించిపశు బీమా, పశువుల వ్యాక్సినేషన్‌పై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి పశు వైద్యాధికారి జి. రిక్కీరాయ్, లైవ్ స్టాక్ అసిస్టెంట్ రాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాయం తమ్మన్నదొర, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

మేడ పైనుంచి జారిపడి యువకుడి మృతి



కాకినాడ జీజీహెచ్‌లో రమేష్ మృతదేహం

రాజవొమ్మంగి: మండలంలోని వాతంగి పంచాయతీ ఓకుర్తి గ్రామంలో మేడ మెట్ల పైనుంచి జారి పడి బేలెం రమేష్(25) అనే యువకుడు మృతి చెందాడని జడ్డంగి ఎస్ఐ రఘునాథరావు మంగళవారం తెలిపారు. వివరాలిలా.. ఏలేశ్వరం మండలం రమణయ్యపేటకు చెందిన రమేష్ తోటి స్నేహితులతో కలిసి రెండు రోజుల కిందట ఈ ప్రాంతంలోని ఓ స్నేహితుడి వివాహ వేడుకకు వచ్చాడు. స్నేహితుల తోపాటు విశ్రాంతి తీసుకునేందుకు ఓకుర్తిలోని ఓ ఇంటి డాబా మెట్లు ఎక్కుతుండగా జారి పడ్డాడు. యువకుడి తలకు తీవ్రమైన గాయం కావడంతో స్నేహితులు అతడిని వెంటనే కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు. అప్పటి నుంచి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మంగళవారం మరణించాడు. రమేష్ రాజమహేంద్రవరంలోని ఆర్ట్స్ కళాశాలలో అటెండర్‌గా పనిచేస్తున్నాడు. భార్య జ్యోతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రఘునాథరావు తెలిపారు.

22 కిలోల గంజాయి స్వాధీనం





కారు, బైక్‌లపై గంజాయి తరలిస్తూ పట్టుబడిన నిందితులతో పోలీసులు

మోతుగూడెం: స్థానిక పోలీస్‌స్టేషన్ చెక్‌పోస్టు వద్ద మంగళవారం నిర్వహించిన తనిఖీల్లో 22 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని ఏడుగురిని అరెస్టు చేసినట్టు ఎస్ఐ గోపాలరావు తెలిపారు. ఒడిశాలోని వంతలగుడా గ్రామం నుంచి నెల్లూరుకు బైక్‌లపై గంజాయి తరలిస్తుండగా చెక్‌పోస్టు వద్ద తనిఖీల్లో గంజాయితో నలుగురు పట్టుబడినట్లు ఆయన తెలిపారు.

మరో కేసులో ఒడిశాలోని గుర్రాలురు గ్రామం నుంచి కారులో గుంటూరుకు గంజాయి తరలిస్తుండగా ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. నిందితుల నుంచి రెండు మోటార్ బైకులు, కారును స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్టు ఆయన పేర్కొన్నారు. పట్టుబడిన నిందితుల్లో గుంటూరు జిల్లాకు చెందిన నలుగురు, నెల్లూరు జిల్లాకు చెందిన వారు ముగ్గురు ఉన్నట్లు తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలిస్తామని ఆయన పేర్కొన్నారు.

కిక్ బాక్సింగ్ పోటీల్లో గిరిజన బాలుడి సత్తా



బంగారుపతకం సాధించిన యువరాజ్

హుకుంపేట: మన్యం పార్వతీపురం జిల్లాలో ఈ నెల 10,11 తేదీల్లో జరిగిన రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో మండలంలోని మారుమూల దుర్గం పంచాయతీ బంగారంగరువు గ్రామానికి చెందిన వర బోయిని యువరాజ్ అనే బాలుడు సత్తాచాటి బంగారుపతకం సాధించాడు. ఈ పోటీల్లో విశాఖ ఉమ్మడి జిల్లా నుంచి ఆరుగురు విద్యార్థులు పాల్గొన్నారు. అండర్ జూనియర్ కేటగిరీ 30 కిలోల విభాగం ఫైనల్‌లో యువరాజ్ గోల్డ్ మెడల్ సాధించినట్టు బాలుడి తండ్రి అప్పలరాజు తెలిపారు. ప్రస్తుతం తమ కుమారుడు అరుకువేలి స్పోర్ట్స్ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాడని చెప్పారు. గత సంవత్సరం హిమాచల్‌ప్రదేశ్‌లో జరిగిన జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో కూడా బంగారు పతకం సాధించాడని తెలిపారు.